నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం జనవరి 02, 2025



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి శ్రీనివాస్‌నాయక్, అనిల్‌రావులను శాలువాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, పర్వతగిరి మండల సీనియర్ నాయకులు మాసాని యాకూబ్,నాయకులు నరుకుడు రవీందర్, బోట్ల కనకరాజు, బొట్ల వీరస్వామి, జిల్లా కనుకయ్య, సైదులు, వెంకన్న రవి, తదితరులు పాల్గొన్నారు.



లక్కమారి కాపులు రాజకీయంగా ఎదగాలి

- రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్రీనివాస్

నవ తెలంగాణ-సంగెం

లక్కమారి కాపులు గ్రామాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికంగా పోటీ చేసి రాజకీయంగా ఎదగాలని లక్కమారి కాపుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని వంజరపల్లి గ్రామ లక్కమారికాపు పొదుపు సంఘం 25ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అధ్యక్షుడు పెంతల రాజు అధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఒక కుల సంఘం 25ఏండ్లుగా ఐక్యతతో ఉంటూ ఎలాంటి భేషజాలకు పోకుండా అందరూ కలిసి లక్కమారి కాపు సంఘంలోని సభ్యులు ఒకరికి ఒకరి సహాయ పడుతూ పొదుపు సంఘాన్ని నడపడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో లక్కమారికాపు రాష్ట్ర నాయకులు మంద రాజమల్లు, అనుముల నర్సిరెడ్డి, గూడ సుదర్శన్‌రెడ్డి, కూస రవీందర్, గోనె రవీందర్, జిల్లా నాయకులు ఎడాకుల మల్లారెడ్డి, కూస రవి, గోనె మల్లారెడ్డి, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్ పెంతల స్రవంతి అనిల్, మాజీ ఉపసర్పంచ్ పెండ్లి చిన్నరాజిరెడ్డి, గ్రామ కమిటీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మారోజు వీరన్న ఆశయ సాధనకు పోరాడాలి

- సిపియుఎస్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు మొగిలి

- ఘనంగా వీరన్న 62వ జయంతి వేడుకలు

నవతెలంగాణ కాశిబుగ్గ

మారోజు వీరన్న ఆశయ సాధన కోసం కులవర్గ పోరాటాలకు సిద్ధం కావాలని సిపియూఎస్ఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దామెర మొగిలి పిలుపునిచ్చారు. బుధవారం మారోజు వీరన్న 62వ జయంతి వేడుకలను సిపియూఎస్ఐ వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు శనిగరపు భిక్షపతి అధ్యక్షతన నర్సంపేట రోడ్డులోని చింతల్ బ్రిడ్జి వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దామెర మొగిలి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వీరన్న విద్యార్థి దశ నుండే విప్లవ భావాలకు ఆకర్షితుడై విద్యార్థి ఉద్యమంలో అనేక సంవత్సరాల పాటు నాయకత్వం వహించి జార్జిరెడ్డి జంపాల ల వారసత్వాన్ని కొనసాగించి బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు. 1985 జూలై 17న కారంచేడులో దళితులపై దమానకాండ జరిగిన తరువాత భారతదేశంలో కుల సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి మార్క్సిజన్ని నిర్దిష్ట పరిస్థితులను అన్వాయింపజేస్తూ కుల వర్గ పోరాట సిద్ధాంతాన్ని రూపొందించి కులవర్గ జమిలి పోరాటాలు నిర్వహించాడని అన్నారు. కార్యక్రమంలో సిపియుఎస్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్ టీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనుబోతుల మల్లేష్ డిబిసిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు పిట్టల రాజమౌళి ముదిరాజ్ కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ వెంకన్న, సోమ రామ్మూర్తి మహాత్మ జ్యోతిబాపూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ నాయకులు వెంకన్న ఇమ్మానుయేల్, అశోక్, లలిత, శరత్, రామారావు, నగేష్, సరిత, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



భీమా కోరేగాం దళిత మృత వీరులకు నివాళులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

భీమా కోరేగాం దళిత మతవీరుల చరిత్ర, అంటరానివారి ఆత్మగౌరవం బానిసత్వంపై తిరుగుబాటని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ అన్నారు. బుధవారం హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భీమా కోరేగాం దళిత మత వీరులకు నివాళులు అర్పించి, మహార్ సైనికుల చరిత్రను కొనియాడారు. ఈ సందర్భంగా రాజేందర్, నరేష్ మాట్లాడుతూ భీమా నది ఒడ్డున కోరేగాంలో జరిగిన యుద్ధ తంత్రాన్ని తెలుసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి 1న భీమా కోరేగాం మహార్ మృతవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి, వారి త్యాహగాలను దేశ ప్రజలకు వివరించి వెలుగులోకి తెచ్చాడని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ వాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్, డిబిఎఫ్ నాయకులు ప్రశాంత్, కుమారస్వామి, రంజిత్, రాజు, స్వామి పాల్గొన్నారు.

4న జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ విద్యా పరిశోధన సంస్థ, తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో సంయుక్తంగా జనవరి 4శనివారం రోజున జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి తెలిపారు. జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్ట్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరంగల్ శంభునిపేటలో అన్ని ప్రభుత్వ గురుకుల మైనారిటీ విద్యా సంస్థలకు తెలుగు మీడియం ఇంగ్లీషు మీడియాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్టు వారు వెల్లడించారు. తెలుగు, ఇంగ్లీషు మీడియం వారిగా ప్రథమ బహుమతికి 1516లు, ద్వితీయ బహుమతికి 1016లు, తతీయ బహుమతికి 516లు నగదుతో పాటు షీల్డులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయబడతాయని తెలిపారు.

యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ కావ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్-2025ను బుధవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ నాయకులు ఎంపీ కడియం కావ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్‌ప్రసాద్ ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్ కోశాధికారి ఎస్ ఏ రవూఫ్ నాయకులు వెంకటేశ్వర రావు, పాక శ్రీనివాస్, నామోజు శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, సత్యనారాయణ, నరసింహారావు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల సుభిక్షమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

అభివృద్ధి సంక్షేమం కొత్త సంవత్సరంలో వేగవంతం

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ -నర్సంపేట



యావత్ తెలంగాణ సమాజం సుభిక్షంగా ఉండాలనేదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిందే తడవుగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి అడుగులు వేసి విజయవంతమైందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు పరిచిన చరిత్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల ఆకాంక్షకు తగిన ప్రణా ళికలు రూపొందించి సుభిక్షమైన పాలనను అందించి కొత్త వరవడిని సృష్టించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. అదే ఉరవడితో నూతన సంవ త్సరంలోనూ సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో రంగరించి ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టేలా నిర్ణ యాలు ఉంటాయన్నారు. ప్రజలు నూతన సంవత్సరంలో తీసుకో బోయే నిర్ణయాలు వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-నర్సంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. బుధవారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు.యాప్‌లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. యాప్‌లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదును సూచించారు. ఇప్పటి వరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని, సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగవంతంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి వందశాతం పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఎంపీడిఓలు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

సంగెం : మండలంలోని పల్లార్‌గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ యాప్ లో ఏవిధంగా లబ్దిదారుల వివరాలు నమోదు చేస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్దిదారుల వివరాలు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని, సర్వేను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, గ్రామ కార్యదర్శి అజయ్, సెర్ప్ సిసి బొజ్జ సురేశ్, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమారస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట జోనల్ స్థాయి కబడ్డీ క్రీడలు విజయవంతంగా సాగాయి. ఈ క్రీడల్లో వర్ధన్నపేట, రాయపర్తి,పర్వతగిరి, మండలాల 16సంవత్సరాల బాల బాలికల కబడ్డీ క్రీడలు ముగింపు సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు . బాలుర జట్టులో ప్రథమ బహుమతి: పర్వతగిరి మండలం దక్కించుకోగా, ద్వితీయ బహుమతి వర్ధన్నపేట డీసీతండా గెలుచుకుంది. బాలికల జట్టులో .ప్రథమ బహుమతి వర్ధన్నపేటకు రాగా ద్వితీయ బహుమతి రాయపర్తి మండలం కొత్తూరుకు దక్కింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కీ.శే. డాక్టర్ వంగాల రవీందర్‌రెడ్డి కుమార్తె డాక్టర్ వంగాల మమత విజేతలకు మెడల్స్ బహూకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుఢ్యాన్ని పెంపొందించు తాయని ప్రతి ఒక్కరు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ప్రత్యేక గుర్తింపు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ సాబీర్‌అలీ, వర్ధన్నపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వర్ధన్నపేట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నాగెల్లి రవీందర్, వర్ధన్నపేట మండల కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్బర్, అసోసియేషన్ సభ్యులు సమ్మెట శ్రీనివాస్, తోటకూరి చంద్రమోహన్ రాజు, రాయిని రవీందర్, ఎండీ ఖాజా మైనుద్దీన్, కొండేటి సత్యం, ఫంకు రాజు, ఎండీ అన్వర్, సతీష్, నాగార్జున, షఫీ, ఆఫ్సర్, అసిఫ్ క్రీడాకారులు స్థానికులు పలువురు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా నియమావళి పాటించాలి

నవతెలంగాణ-నర్సంపేట

రోడ్డు భద్రతా నియమావళి పాటించాలని ఎస్ఐ జీ.అరుణ్ అన్నారు. బుధవారం ఆర్టీసీ డిపో ఆవరణంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట సబ్ ఇనిస్పెక్టర్ జీ. అరుణ్ ముఖ్య అతిథిగా డ్రైవర్, కండక్టర్, గ్యారేజ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా డ్రైవర్లు డ్యూటీ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం మంచిది కాదని, రోడ్డు మీద చాలా వాహనాలు ఉంటాయన్నారు. ప్రమాదాలు పట్ల జాగ్రత్త వహించాలన్నారు. డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నెల రోజుల పాటు ఆర్టీసీ సిబ్బందికి ప్రమాదాలు శిక్షణా ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్‌లు డీఎస్ నారాయణ, ఎస్డీఏ వెంకటేశ్వర్లు, డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్యనగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ లాసాని సాంబయ్య (43) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సాంబయ్య మంగళవారం రాత్రి 11గంటల సమయంలో హసన్‌పర్తి నుండి సుందరయ్యనగర్‌కు వస్తున్న క్రమంలో భీమారం వద్ద ఎదురుగా వస్తున్న టూ వీలర్ వెహికల్ సాంబయ్య ఆటోను బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆటో ముందు భాగం గ్లాస్ సాంబయ్యకు తలలో గుచ్చుకోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. సాంబయ్య మృతి చెందిన విషయాన్ని తోటి ఆటో డ్రైవర్లు, స్థానిక నాయకులు బుధవారం సాంబయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాంబయ్యకు నివాళులు అర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు గంధ్రాతి భాస్కర్, దుబ్బ శ్రీనివాస్, కేతిరి రాజశేఖర్, అడుప మహేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎండీ సలీం, స్థానిక నాయకులు గంధ్రతి నవీన్, కొత్తపల్లి అనిల్, సునీల్, సంతోష్, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వగృహానికి చేరుకొని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జెడ్పీటీసీ బత్తిని స్వప్న శ్రీనివాస్, రామసాయం ఉపేందర్‌రెడ్డి, జాటోత్ సదర్ లాల్, సొసైటీ వైస్ చైర్మన్ వేణు కృష్ణ మౌలానా, అజార్, కిషన్ రావు, వల్లెపు సోమయ్య, భూక్య వెంకన్న వల్లెపు శ్రీను, ఎస్కే నాగుల్ మీరా సొసైటీ డైరెక్టర్లు సునీత రాజు అశోక్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్, శ్రీనివాస్ ఉప్పు రాజు, నరేష్ లతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.



నిరుపేద మహిళలకు చీరల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి గ్రామంలోని ఐపిసి మేనోర ప్రార్థన మందిరంలో బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, పాస్టర్ ప్రభాకర్, పాస్టరమ్మ హైమావతి, సంఘ పెద్దలు జన్ను జక్కరియా, సరిత,లుధియా గుండె సంతోష్, రేణుక, సంఘ పెద్దలు తదిపరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ ఎంపీడీవోగా సునీల్‌రాజ్

నవతెలంగాణ-ఖానాపురం



నూతన ఎంపీడీవోగా అంబటి సునీల్‌రాజ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మండ లంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఈగల భారతి మంగళ వారం పదవీ విరమణ పొందారు. కాగా అదే మండ లంలో ఎంపీ వోగా విధులు నిర్వర్తిస్తున్న అంబటి సునీల్ రాజుకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడంతో పాటు మండల ప్రజలకు తనవంతు సహకారాలు అందిస్తానని, ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

సాంఘీక సంక్షేమ,గిరిజన సంక్షేమ,మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాదారణ గురుకుల పాఠశాలల్లో 2025 - 2026 విద్యా సంవత్సరానికిగాను వివిధ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు డి సి ఓ (డిస్ట్రిక్ట్ కో ఆర్డినేట్ ఆఫీసర్ పి.అపర్ణ తెలిపారు.2024 - 2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4,5,6,7,8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్యాక్ లాగ్ ఖాళీలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా రూ.100చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ దరఖాస్తులకు చివరి తేదీ 1ఫిబ్రవరి వరకు ఉంటుందని, ప్రవేశ పరీక్ష 23 ఫిబ్రవరి న నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు,తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా హ్యాపీ న్యూ ఇయర్ వేడుకలు

అర్ధరాత్రి అట్టహాసంగా సంబురాలు

కేకుల కటింగ్, స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



కొత్త సంవత్సరానికి ప్రజలు కోటి ఆశలతో స్వాగతం పలికారు. సరిగ్గా రాత్రి 12గంటలకు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని సాదరంగా ఆహ్వానించారు. 2025 సంవత్సరంలో అన్నీ శుభాలే కలగాలని, అందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సెల్‌ఫోన్ వాట్సప్ సందేశాలు వెల్లువెత్తాయి. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ అందరూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. కేకులు కట్ చేశారు. స్వీట్లు పంచుకున్నారు. పరస్పరం ఆలింగనం చేసుకున్నారు. సంతోషంతో న త్యాలు చేశారు. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ పాటలు పాడారు.మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారుమి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి యాదవ్, అడ్వాలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజు నాయక్,మాజీ సర్పంచ్ రాజు నాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాహుల్, నర్సింగరావు,మహేష్ పాల్గొన్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : ఐటీశాఖ మంత్రి

మంథని నియోజకవర్గ పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలతో పాటు యావత్ రాష్ట్ర ప్రజలకు బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రజలందరికీ హృదయ పూర్వక 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, మరింత ఉన్నత స్థాయిలో గడపాలని అ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తరుపున, ప్రతి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.

అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి : చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్

నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని యునైటెడ్ ఫోరమ్ పర్ సమాచార హక్కుచట్టం రక్షణ వేదిక భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ ఆకాంక్షించారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. గతం పునాదుల మీద వర్తమానంలో జీవిస్తూ సమీప భవిష్యత్తును దర్శిస్తూ మనం నిర్దేశించుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగడమే జీవితం అన్నారు. అలా రేపటి మీద ఆశతో ఆశవాహ ద క్పథంతో జీవిస్తున్న అలుపెరుగని బాటసారిలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గణపురం : మండలంలో వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాత్రి 12 గంటల తర్వాత కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరం సందర్భేగా ప్రజలు వారి యొక్క పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలని ప్రారంభించుకున్నారు. అనంతరం వేడుకల్లో పాల్గొని హంగామా చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జర్నలిస్ట్ లు ఘనంగా 2025 ను స్వాగతిస్తూ నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శాంతి,సంతోషం,ఆరోగ్యం, అభివృద్ధి కలిగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

తాడ్వాయి : నూతన సంవత్సర వేడుకల (న్యూ ఇయర్ 2025) నేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భేగా అధికారులు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచులు ప్రజాప్రతితులు ప్రముఖ నాయకులకు ఆయా పార్టీల శ్రేణులు అభిమానులు పలువురు హాజరై స్వీట్లు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. నివాసాల వద్ద పార్టీ కార్యాల వద్ద న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి కేకులు స్వీట్లు అందజేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తాలపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ వద్ద దుకాణం నిర్వహిస్తున్న కేదాసి రమేష్ దుకాణంలో 2380రూపాయల విలువైన అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ దామెర

దామెర మండలంలో 163 జాతీయ రహదారిపై ఊరుగొండ శివారులో కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగినది. బుధవారం హసన్ పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన మైగాని మల్లేశం (58) ఎస్‌విసి కన్స్ట్రక్షన్ కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధులు ముగించుకొని ఇంటికి టూ వీలర్‌పై వెళ్తుండగా ఊరుగొండ వద్ద వెనుక వైపు నుండి వచ్చిన కారు ఢీకొనడంతో మల్లేశంకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అప్పటికే వైద్యులు మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుని భార్య శారద ఫిర్యాదు మేరకు ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం ఏకశిల పార్కు ధర్నా చౌక్‌లో చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడిశాల సత్యనారాయణ, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్మయ్యలతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు సమంజసమైనవని, చాలీచాలని వేతనాలతో పని చేస్తూ విద్యాశాఖ పటిష్టతకు కృషి చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం మానవతా దకృథంతో వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. వెంటనే సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి పే స్కేల్ అమలయ్యేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టిసిఆర్‌పిఏ రాష్ట్ర బాధ్యులు మొగిలిచర్ల శ్రీనివాస్, స్వాతి, జ్యోతి, పబ్బు రాజు, ఆనందం, కుమార్, సంపత్, మహేందర్, రాజకుమార్, కే శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రజా పోరాటాల పార్టీ సీపీఐ

ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

సీపీఐలో పలువురి చేరిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజాపోరాటాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేది సిపిఐ మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ఎంసీపీఐ నుండి సిపిఐలో చేరారు. చేరిన వారికి చాడ వెంకట్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్నాయని, ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్. అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య, మెట్టు శ్యామ్ సుందర్‌రెడ్డి, మాలోతు శంకర్, బత్తిని సదానందం, రమేష్ దేవా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట్ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ గౌరవ అధ్యక్షులు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో బుధవారం క్యాంపు ఆఫీస్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని 47డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ స్థాపించి 9సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నూతన సంవత్సరా క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికి నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వర్కర్స్ జాగ్రత్తగా సేఫ్టీగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిలువేరు విజయభాస్కర్, బర్ల రాజకుమార్, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అధ్యక్షులు పోగుల జక్సన్, ఉప అధ్యక్షులు బి. శేషాద్రి ప్రధాన కార్యదర్శి సిహెచ్ భాస్కర్, ఏ. శ్రీనివాస్, జె. ప్రవీణ్, ఎస్.కె రిజవాన్, ఎండీ రహీం, బి రమేష్, డి రవికుమార్, గోపినాయక్ తదితరులు పాల్గొన్నారు



ఆత్మకూర్ చర్చిలో దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఇండియా పెంతెకోస్త్ చర్చిలో పాస్టర్ పెరుమాండ్ల సరోజన భాస్కర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యేసు ప్రభు చూపిన మార్గమే అందరికీ ఆదర్శమని ప్రేమ శాంతి కరుణామయుడు అందరిని చల్లగా చూస్తున్నారని, సొంత ఊరికి ఎంత సేవ చేసినా తక్కువేనని ఎమ్మెల్యే, మంత్రితో మాట్లాడి ఊరు అభివృద్ధి కోసం పాటు పడతానని రామకృష్ణ అన్నారు. అనంతరం పాస్టర్ పెరుమాండ్ల భాస్కర్ సరోజన ఆధ్వర్యంలో పెరుమాండ్ల రామకృష్ణ శాలిని దంపతులు కుమారుడు శ్రేయన్స్‌రాయ్‌లు చర్చిలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు విల్సన్ కోర్నేలు, రాజు, చిన్ని ఉమా, సంఘస్తులు ప్రజలు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హసన్‌పర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో పార్టీ బలోపేతానికి కార్య కర్తలందరు కలిసికట్టుగా పని చేయాలని తెలిపినట్టు రజినీ కుమార్ తెలిపారు.

ప్రెస్‌క్లబ్ సభ్యులకు స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో కేక్‌కట్ చేసి సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులకు నూతన సంవత్సరం సందర్భంగా 'స్వీట్ బాక్సులు' పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గాకరపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు ఎండీ నయీంపాషా, కమటం వేణుగోపాల్, మంచాల రాజు, వివిధ యూనియన్ల నేతలు, డెస్క్, ఫొటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.



తిలక్ నిజాయితీపరుడైన జర్నలిస్ట్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

- వారి కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన శాయంపేట మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ బాల్నె తిలక్‌బాబు కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తిలక్ నిజాయితీ పరుడైన జర్నలిస్ట్ అని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎంతో అవగాహన ఉన్న వ్యక్తి అని తెలిపారు. సుదీర్ఘ కాలంగా జర్నలిస్టుగా విధులు నిర్వహించారని, అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. ఆయన అకాల మరణం ఎంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



నూతన సంవత్సర ప్రార్థనకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేటలో అల్ఫా ఒమేగా చర్చి ఫాదర్ బిషప్ జాన్ మార్కండేయ, రోజ్మేరీ, నిఖిల్ జాన్, దీవెన కుమారి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర ప్రార్థనలో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రాజాలి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీ రాజు, సమతా, మొహమ్మద్ అంకుస్, ఏఐసీసీ నాయకులు పులి అనిల్, తబ్బు, అస్గర్, నాగరాజు, అల్ఫా ఒమేగా మినిస్ట్రీస్ పాస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు టీఎన్‌జీవోస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-సుబేదారి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని టీఎన్జీవోస్ యూనియర్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్ల నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగుల కృషితోనే సంక్షేమ ఫలాలు నియోజకవర్గ ప్రజలకు అందుతాయని, నియోజకవర్గ సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటానని, ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు



వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేతలు కత్తి రమేష్, రాము నాయక్, లక్ష్మీప్రసాద్, మోయిజ్, జిల్లా నేతలు సురేష్, రామజనేయులు, రాజీవ్, రాజేశ్వర్‌రెడ్డి, అనూప్, ప్రణయ్, పర్వీ, అశోక్, గోపి కిషోర్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జంగాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-నక్కలగుట్ట

ఆయిల్ సీడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జంగా రాఘవరెడ్డిని బుధవారం నవతెలంగాణ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ సదరం ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా నవతెలంగాణ బందంతో జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను నవతెలంగాణ పత్రిక ప్రజలకు అద్భుతంగా చేరవేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయిల్ కార్పొరేషన్‌ను గతంలో కంటే కొత్త సంవత్సరంలో రెట్టింపు అభివృద్ధిపతాన తీసుకువెళ్తానన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ సిబ్బంది, రిపోర్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్లు గీరెడ్డి అనిల్‌రెడ్డి, మందల సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంగా రాఘవరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నూతన సంవత్సరం 2025ని పురస్కరించుకుని బుధవారం ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి-సుజాత దంపతులను 47వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలగుచ్ఛం అందించి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, గంగుల రాజిరెడ్డి, చిన్న, మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి, అర్చన, ప్రగతి, ఇమ్మడి నాగరాజు, సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ అందరికీ అవసరం

ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సమాజంలో ప్రతి ఒక్కరికి ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ అవసరమని ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఎల్ఐసి స్టార్ హెల్త్ క్యాలెండర్‌ను బుధవారం టేకులగూడెంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్క కుటుంబానికి అవసరమని చెప్పారు. ఇన్సూరెన్స్ విలువ తెలియాలంటే ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిన వారిని చూస్తే తెలుస్తుందన్నారు. ప్రస్తుత రోజుల్లో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని, ప్రతి ఒక్కరు ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకుని కుటుంబాన్ని ధీమాగా



ఉంచాలని సూచించారు. ఎల్ఐసిలో పాలసీలు సురక్షితమైనవని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న సంస్థ ఎల్ఐసి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ప్రారంభం కానున్న నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు

ఫలించిన 'కొండా' కృషి

త్వరలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్‌లకు నూతన బిల్డింగ్ నిర్మాణం

హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

మంత్రి కొండాకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ స్టేషన్ రోడ్‌లోని కష్ణ కాలనీలో వున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్‌లకు త్వరలో నూతన బిల్డింగ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకోనుంది. గత ఆగస్టు నెలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ ను తనిఖీ చేసిన మురళీధర్‌రావు సమస్యలను స్వయంగా పరిశీలించారు. దీంతో బిల్డింగ్ నిర్మిస్తామని హామీ ఇచ్చి ఆ దిశగా కొండా మురళితో పాటు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ స్వయంగా దృష్టి సారించి, కార్యాచరణను ప్రారంభించారు. త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకుగాను కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 4.5 కోట్లు, హై స్కూల్ నిర్మాణానికి రూ. 1.48 కోట్లతో మొత్తం రూ. 5.98 కోట్లతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అంచనా ప్రణాళికలను సిద్ధం చేసింది. సిఎస్ఆర్ నిధులను



సమీకరించిన వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొత్త బిల్డింగ్ నిర్మాణంతో తమ సమస్యలు తీరనుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శరదతి, హై స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ కుమార్ హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ లో మంత్రి కొండా సురేఖను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు, వరంగల్ జిల్లా సమగ్రాభివద్ధికి శక్తివంచన లేకుండా కషి చేస్తూనే వుంటామని మంత్రి సురేఖ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్‌ను అత్యద్భుతంగా తీర్చిదిద్దే దిశగా పట్టుబట్టి ఒక్కో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతూ, వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయ్యేలా శ్రమిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.



క్షణికావేశంతో వివాహిత ఆత్మహత్య

నిరుపేద మృతదేహానికి

ఆశ్రయమిచ్చిన సీపీఐ(ఎం) కార్యాలయం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

క్షణికావేశంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన వీణవంక రమేష్, సౌజన్య దంపతులు. కాగా జీవనోపాధి భాగంగా రమేష్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వారికి సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లో భార్యాపిల్లలతో నివసిస్తున్నారు. డిసెంబర్ 2న భార్యాభర్తల మధ చిన్న గొడవ జరుగగా భర్త రమేష్ సౌజన్యను మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన సౌజన్య ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఉరి వేసుకుంది. గమనించిన భర్త రమేష్ వెంటనే తలుపులు బద్దలు కొట్టుకొని ఆమెను కాపాడాడు. కానీ ఆమె గొంతుకు ఉరి పడటంతో, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి తరలించి చికిత్స చేస్తున్నప్పటికీ పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందింది. సీఐ పులి రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో మతదేహాన్ని కిరాయి ఉంటున్నవారు వేసుకోనివ్వరని రమేష్ తెలుపడంతో సుందర సుందరయ్య నగర్ కాలనీ వాసులు మేమున్నామంటూ పార్టీ కార్యాలయాన్ని వారికి అప్పగించి తలకొంత ఆర్థికసాయం చేశారు. చంద్రమండలానికి శాటిలైట్ పంపుతున్న ఈ కాలంలో ఇంకా మతదేహన్ని ఇంటి ముందుకు వేసుకోకపోవడం ఏంటని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబమైన రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పొన్నం యువసేన ఆర్థికసాయం

బాధిత కుటుంబాన్ని పొన్నం యువసేన హుస్నాబాద్ నియోజకర్గ అధ్యక్షుడు తంగళ్లపల్లి రమేష్ పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అంజేశారు. బాధిత కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.



మార్నేని రవీందర్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఐనవోలు

నూతన సంవత్సరం 2025ను పురస్కరించుకొని ఐనవోలులో బుధవారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుకు ఆయన స్వగహంలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బ్యాంక్ ఉద్యోగస్తులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మార్నేని ధన్యవాదాలు తెలిపారు.



ఎమ్మెల్యేకు మహిళా నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేత మహిళా కాంగ్రెస్ నాయకులు కేక్‌కట్ చేయించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ, హసన్‌పర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరిక పూల, కాజీపేట మండల అధ్యక్షురాలు నీలం రజిని, హసన్‌పర్తి మండల మహిళ అధ్యక్షురాలు స్వాతి తదితరులు ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నూతన సంవత్సరం సందర్భంగా రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో రైల్వే కాంట్రాక్టర్ పి.సురేష్ బాబు సమక్షంలో పేద ప్రజలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కృష్ణంరాజు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ బిజయ్ శంకర్, సత్యారావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ధనం, పాలడుగుల శివ, అజ్బల్, యూత్ సభ్యులు రాజేష్, ప్రదీప్, సురేష్, సాయి ప్రదీప్, శ్యామ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధ వారం ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో నవతెలంగాణ క్యాలెండర్-2025ను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ... వార్త సమాచారం వేగంగా అందించడంలో నవతెలంగాణ దినపత్రిక ముందుంటుందని అన్నారు. మీడియా రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని మెరుపు వేగంతో ప్రజలకు సమాచారం అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న నవతెలంగాణ దినపత్రిక దినదిన అభివృద్ధి చెంది మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయనవెంట ఏఎస్ఐ కుమారస్వామి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆదరణ పొందే పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక

- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలి
- సమగ్ర విశిష్ట కథనాలు అందించాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- నూతన సంవత్సర క్యాలెండర్-2025 ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజా ఆదరణ పొందే ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ మరింత సమగ్ర విశిష్ట కథనాలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవతెలంగాణ-2025 నూతన క్యాలెండర్‌ను అవిష్కరించి, విలేకరులకు, ప్రజాప్రతినిధులకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవ తెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తున్న నవతెలంగాణ పత్రిక ప్రజల పత్రికని కొనియాడారు. నవ తెలంగాణ తనదైన ఒరవడిలో వార్తలను ప్రచురిస్తూ అందరి మన్ననలను పొందుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసు కువస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా నిలవాలని సూచించారు. గత ఏడాది మంచి చెడులను మరచి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి పాఠకులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల స జన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు మాచర్ల సంతోష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటంతో సెల్ఫీదిగుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

- 23వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటంతో సెల్ఫీ దిగుతూ సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగులు నిరసన తెలియజేశారు. ఎస్ఎస్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 23 రోజులకు చేరింది. సీఎం రేవంత్ రెడ్డి మాస్క్ ధరించిన ఉద్యోగితో ఫొటోలు దిగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఉద్యోగులకు రూ.10లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, మహేందర్ రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, కనకలక్ష్మి, సతీష్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెలికి తీసే పత్రిక 'నవతెలంగాణ'

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న పత్రిక 'నవతెలంగాణ' అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనం లో నవతెలంగాణ-2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని అభివర్ణించారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. ప్రజాసమస్యలు వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేస్తుందన్నారు. కష్టజీవులకు బాసటగా నిలిచి కార్మిక, కర్షక శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెలికితీస్తూ ప్రజలకు నిజాన్ని తెలియజేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రజలను ఐక్యమత్యం చేస్తూ పోరాటాలకు సిద్ధం చేయడంలో నవతెలంగాణ కృషి గొప్పది అన్నారు. అనుదినం.. జనస్వరంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి చేరవేసే విషయంలో నవతెలంగాణ పత్రిక ముందుంటుందన్నారు. ప్రజల మన్ననలు పొందుతూ మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరి ష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తున్న నవతెలంగాణ పత్రికను ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్‌కుమార్, టౌన్ రిపోర్టర్ పుల్ల సృజన్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, నూనేటి నరేష్, మేకల మహేందర్, ఎండీ రఫీ, గట్టు శంకర్, పాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన రేట్లకు అనుకూలంగా హమాలీ రేట్లు పెంచాలి

- సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-చిట్యాల







నిత్యవసర ధరలు వివిధ రకాల ధరల పెరుగుదలకు అనుగుణంగా సివిల్ సప్లై హమాలీల రేట్లు పెంచాలని ఆ సంఘం నాయకులు నిలవధిక సమ్మె చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఆవరణలో సివిల్ సప్లై హమాలి మేస్త్రి సరిగుమ్మల సురేష్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. 1 జనవరి 2024 నుండి కొత్త రేట్ల ఒప్పందం జరగాల్సి ఉందని చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హమాలీ రేట్లు క్వింటాల్‌కు రూ.26 నుండి రూ.35కి పెంచాలని, 350 కిలోల బెల్స్ బండల్‌కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతికి రూ.200కు పెంచాలని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200కు పెంచాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, బోనస్ రూ.6500 నుండి రూ.10,000కు పెంచి చెల్లించాలని, రిటైర్డైన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగు లుగా నియమించాలని, యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి 2 వేలకు పెంచాలని, గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. సివిల్ సప్లయీస్ హమాలి కార్మికులు ఆరేపల్లి సమ్మయ్య, గుర్రపు నర్సయ్య, దాసరపు సాంబయ్య, నాగరాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల పెంపుకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మహదేవపూర్ మండల కేంద్రంలో సివిల్ సప్లై గోదాం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. దాదాపుగా 12 నెలల తర్వాత కూడా పెంచిన హమాలిరేట్లకు సంబంధించిన జీవో విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే తమడిమాండ్లు పరిష్కరించాలని కోరారు. హమాలి సంఘం అధ్యక్షులు కె రాములు, బాలయ్య, హరిబాబు, అంజన్న సంపత్ సంతోష్ వెంకటయ్య, పోచయ్య, ధర్మయ్య, బొందయ్య, రాజయ్య వెంకటయ్య, ప్రశాంత్, సురేష్, శేఖర్, లక్ష్మయ్య, కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : మండల కేంద్రంలో బుధవారం జీసీసీ కార్యాలయం ముందు సివిల్ సప్లై హమాలీలు నిరవధిక సమ్మె నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి ఎండి నాసర్ పూర్తి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన హమాలీల రేట్ల జీవోనూ అమలు చేయాలన్నారు. హమాలీ కార్మికుల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని కోరారు. హమాలీలు వెల్దండి కొమరయ్య వెల్దండి రమేష్, దానం బిక్షపతి, మాటేటి కుమార్ అక్కినపల్లి రవి, పాషాకంటి శ్రీధర్, బొద్దుల రాజు గాడిచర్ల బాబు, పోస సురేష్, చిటమట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను నిర్భయంగా వెలికి తీయాలి

- సీఐ శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



వాస్తవాలను పాఠకుల ముందు చేరవేయడానికి పత్రికలు నిర్భయంగా వాస్తవాలను వెలికి తీయాలని సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం సీఐ, ఎస్సైలు నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజల పక్షాణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ పత్రిక చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. కార్మిక, కర్షక, ప్రజల హక్కుల సాధనకు, ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నవతెలంగాణ జర్నలిస్టులు అంకితబావంతో పనిచేడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు అఫ్జల్ పాషా బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కాజా పాషా, పాత్రికేయులు ఇరుసవడ్ల బిక్షపతి, బోడ సత్యం, తదితరులు పాల్గొన్నారు.



రెగ్యులర్ భిక్ష కాదు... మా హక్కు

- రెండోసారి సమగ్ర శిక్షా ఉద్యోగుల చర్చలు విఫలం

నవతెలంగాణ - ములుగు

రెగ్యులరైజేషన్ భిక్ష కాదని తమ హక్కు అని జేఏసీ నాయకులు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మె 23వ రోజుకి చేరుకుంది. బుధవారం రాష్ట్రశాఖతో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, రాష్ట్ర పథక సంచాల కులు నరసింహారెడ్డితో జరిగిన చర్చలో ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించుటకు ప్రభుత్వం సబ్ కమిటీ వేసి విచారిస్తామని తెలిపింది. దీంతో జిల్లాలో వారి సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర అధికారుల నుండి జిల్లా అధికారులకు తమ స్థానంలో ప్రత్యామ్నాయంగా గవర్నమెంట్ ఉపాధ్యాయులను తీసుకుంటూ పనులు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా చేస్తున్న పనికి తగిన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తూ నేడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, చిరంజీవి, కార్యవర్గ సభ్యులు సుజాత, సమన్వయకర్తలు రాజేశ్వరి, దేవేందర్, చందన,స్వరూప, మమత, తదితరులు పాల్గొన్నారు.



లక్నవరం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని రామాలయంలో బుధవారం లక్నవరం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. లక్నవరం ఫోటోగ్రాఫర్ల సర్వసభ్య సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యుడు భూపతి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు నర్రా రఘువీర్ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ల డైరీని ఆవిష్కరించడం జరిగింది. లక్నవరం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పొన్నగంటి దేవేందర్రావు(లక్ష్మీ స్టూడియో), ప్రధాన కార్యదర్శిగా అంబాల మురళి(వంశి స్టూడియో), కోశాధికారిగా కుమ్మరికుంట్ల పరశురాం(వాసు స్టూడియో)ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ముడి సరుకుల ధరలు పెరిగినందున వాటికి అనుగుణంగా సంఘం నిర్ణయించిన ధరలకు సంఘం సభ్యులు అందరూ సంఘానికి కట్టుబడి ఉంటామని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో ఐలయ్య, స్వామి, శ్రీకాంత్, రాము, సురక్షిత్ కుమార్ పాల్గొన్నారు.



జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్లాంకెట్లు పంపిణీ

నవతెలంగాణ- ములుగు

మంగపేట మండలం మంగపేట గ్రామంలోని కస్తూరి బాయి మహిళా మండలి వృద్ధాశ్రమంలో మంగళవారం జనని ఫౌండేషన్ ములుగు వారి సమన్వయంతో మంగపేట ఓల్డ్ ఏజ్ హోమ్ 40 మందికి బ్లాంకెట్స్ అందించారు. ములుగు జిల్లాలోని నిరుపేదలకు మా సంస్థ ద్వారా చేస్తున్నా మని, గత నెలలో 8,9 10వ తరగతి చదువుతున్న బాలికలకు హైజీన్ కిట్స్ అందజేశామని నిరుపేద బాలికలకు అందరికీ అందేలా కృషి చేస్తామని జనని ఫౌండేషన్ వారు తెలిపారు. కార్యక్ర మంలో జనని ఫౌండేషన్ సిబ్బంది సద్దాం హుస్సేన్, ముఖేష్, బిక్షపతి గౌడ్, యాకుబ్ పాషా, ఓల్డ్ ఏజ్ హోమ్ సామ్రాజం తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇంటికి రూ.500

టీఏ డబ్బులు వసూలు చేశాడని ఎంపీడీఓకు ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

మహాముత్తారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పేరిట ఓ అధికారి డబ్బులు వసూలుకు పాల్పడగా గ్రామస్తులు ఎంపీడీఓకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. మహాముత్తారం మండలం దౌతుపల్లిలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ ఇటీవల సర్వే నిర్వహించారు. ఇళ్లు మంజూరు కావాలంటే ఒక్కో లబ్ధిదారుడు రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేసి సుమారు 10మంది వద్ద రూ.5వేల వరకు డబ్బులు తీసుకున్నాడు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు మంజూరవుతాయని తెలుసుకున్న బాధితులు సదరు టీఏను డబ్బులు తిరిగి అడగగా స్పందించలేదు. దీంతో వారు ఎంపీడీఓ శ్రీనివాస్‌రావుకు ఫిర్యాదు చేసినట్టు బాధితులు బుధవారం తెలిపారు. విచారణ జరిపి తమ డబ్బులు తమకు ఇప్పించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో సమ్మక్క, రజిత, సునిత, రాజక్క, లక్ష్మి, రామక్క, రజిత, మల్లయ్య, మల్లక్క, పోశమ్మ ఉన్నారు.



కిరాణా షాప్ ప్రారంభం

హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన అంబాల ఆనందం కిరాణా షాప్, కూరగాయల షాప్‌ను కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూములు లేని వారు వలసలు పోకుండా వ్యవసాయదార వ్యాపారాలను చేస్తూ స్థానికంగా ఉండి అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలు కూడా వారి వద్ద కొనుగోలు చేస్తూ ఉండాలని, వారిని వలస పోనీవ్వకుండా సహకరించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట గట్టయ్య, కొయ్యల చిరంజీవి,వంగ నరేష్,గొల్లపల్లి శ్రీకాంత్, రాజు, నునేటి రమేష్, పండుగ అనిల్, నానవేణి రాజు, బండ సాంబ శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.



చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. మండలంలోని అంకుషాపూర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సెలవుల్లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను బుధవారం క్రీడాకారులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ సెలవు దినాల్లో యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా, క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడా పోటీల వల్ల ఇతర ప్రాంతాల యువకులతో పరిచయాలు ఏర్పడి స్నేహపూర్వకంగా వ్యవహరించడంతోపాటు, శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య, కోయల చిరంజీవి, వంగ నరేష్, నునేటి రమేష్, నానవేణి రాజు, గొల్లపల్లి శ్రీకాంత్, రాజు, పండుగ అనిల్, నాయకులు అంకుషాపూర్ యూత్ నాయకులు పాల్గొన్నారు..



పదోన్నతి ఉత్తర్వులు అందజేత

నవతెలంగాణ-గణపురం

కేటీకేఓసీ-త్రీ ప్రాజెక్టులో అర్హత గల ఉద్యోగులకు సర్వీస్ లింక్డు ప్రమోషన్ పదోన్నతి ఉత్తర్వులు బుధవారం ప్రాజెక్టు మేనేజర్‌లు శ్రీ భాను ప్రసాద్. శ్రీనివాస్, రాంబాబు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదోన్నతులు ఉద్యోగుల్లో బాధ్యతాభారం పెంపొందించడంతో పాటు, ప్రాజెక్టు లక్ష్యాల సాధనకు ఉత్సాహాన్ని అందించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అన్ని వర్గాల ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. సామూహిక భాగస్వామ్యంతో ప్రాజెక్టు విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టు అభివృద్ధికి ఉద్యోగుల నిబద్ధత, శ్రమ దోహదపడుతుందని చెప్పారు. వీక్షణం ఎడిటర్ వేణుగోపాలపై మతోన్మాదులు దాడికి పాల్పడడాన్ని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్ యువసేన

నవతెలంగాణ-గణపురం

మొగుళ్ళపల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అదేశాలమేరకు జన్నె శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను భూపాలపల్లి జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, కేటీఆర్ సేన నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం కేటీఆర్ సేన మండల అధ్యక్షులు కర్రు ప్రవీణ్, రేగొండ అధ్యక్షులు ఎడ్ల అనుష్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు దేవేందర్, రాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎంపీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పొట్లపల్లి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యను బుధవారం చిల్పూర్ గుట్ట దేవస్థాన పాలక మండలి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్లపల్లి శ్రీధర్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి, వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సభ్యులు గోలి రాజశేఖర్, గణగోని రమేష్, వేముల వెంకటేశ్వర్లు, ఎనగందుల రత్నాకర్‌రెడ్డి, చల్లా వెంకటరమణాదేవి, పుల్యాల నారాయణరెడ్డి, మహేష్, తాళ్లపల్లి బుచ్చయ్య, కొలిపాక రాజు, చెట్యారి రవి, పులికాసి రాజయ్య, ఎడమ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ టౌన్ షిప్‌లో.. నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారిపై కలెక్టరేట్‌కు అత్యంత సమీపంలో వెలిసిన గణేష్ టౌన్ షిప్ కాలనీలోని ప్రధాన పార్క్ లో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొత్త సంవత్సరం వేడుకల్లో మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఆడి పాడారు. నిర్వాహకులు కాలనీవాసులందరికి భోజన ఏర్పాట్లు చేశారు. 2025 సంవత్సరం ప్రవేశిస్తున్న సమయంలో కాలనీ వాసులందరూ కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో కుర్రెముల లత, జె.లత, ప్రధానోపాధ్యాయురాలు మారగోని సునంద, కుర్రెముల అనిత, యమున, వినిత తదితర మహిళలతో పాటు కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు కుర్రెముల మోహన్‌గౌడ్, అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కుర్రెముల లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నలుసాని తిరుపతిరెడ్డి ఎన్‌టీఆర్‌కాలనీ వాసులు శ్రీకాంత్‌రెడ్డి, మాధవరెడ్డి, మాజీ జడ్పీటీసీ పద్మజా వెంకట్‌రెడ్డి, వీరాంజనేయులు, బీజేపీ జిల్లా నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి, మారగోని సిద్ధయ్యగౌడ్, కాంట్రాక్టర్ రమేష్, ఇన్నారెడ్డి, సత్యనారాయణ, మల్లేష్, వేముల వెంకన్న గౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వేముల రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 కు స్వాగతం పలుకుతూ బుధవారం మండల కేంద్రంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ప్రజలకు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇళ్ళ ముందు రంగవల్లిలతో ముగ్గులు వేశారు. ముగ్గులతో 2025 సంవత్సరానికి మహిళలు స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధికంగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. సోమేశ్వరాలయం భక్తులతో సందడిగా మారింది.

మాజీ సర్పంచ్ యాదయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ



నవతెలంగాణ- లింగాలఘనపురం

మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ గట్టగల్ల యాదయ్య దశదిన కర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వెళ్లి యాదయ్య చిత్రపటానికి బుధవారం నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా కోరేగావ్ విజయ దివాస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



భీమా కోరేగావ్ చరిత్ర యావత్ సమాజానికి స్ఫూర్తియని బహుజన ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ అక్కనపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ విజయ్ దివాస్ కార్యక్రమం బీఎస్పీ నియోజక వర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో నాయకులు నలిమెల నాగరాజు, గాదె పృథ్వీ, చాడ ఏలియా, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్, జీడి రమేష్, కుమార్, రాజు, కుంబోజు సందీప్, కలకోల సుధాకర్, డానియేల్‌లు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్



రోడ్డు భద్రత మా సోత్సవాలను జిల్లా డీటీవో జైపాల్ రెడ్డి ప్రారంభించారు బుధవారం మహబూబాబాద్ జిల్లా డీటీవో కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్క రించి మాట్లాడారు. ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మాసోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని బ్లాక్ స్పాట్స్‌లను సరిదిద్ది గుంతలను పూడ్చి రోడ్లు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎఎంవీఐలు సాయి చరణ్ వెంకట్‌రెడ్డి, కానిస్టేబుళ్లు వరుణ్, కృష్ణారెడ్డి హోంగార్డ్స్, సురేష్, ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో బుధవారం డీసీసీ అధ్య క్షులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కొమ్మూరి సీఎంకు నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలిపారు. కొద్దిసేపు నియో జకవర్గ అభివృద్ధి పట్ల ఇరు వురు నేతలు చర్చించారు.

ప్రజల్ని మభ్యపెట్టి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అటకెక్కాయని, అక్రమ కేసులు, అరెస్ట్‌లు, వేధింపుల పరిపాలన కొనసాగుతుందని, ప్రజల్ని మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి అని మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ధ్వజమెత్తారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను, ప్రజానీకాన్ని మోసం చేస్తున్నదని, మార్పు పేరిట ప్రజలను, తెలంగాణ అస్తిత్వాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నదని దుయ్యబట్టారు. రూ.లక్షా 27వేల కోట్ల అప్పు చేసి, సీఎం ఏఒక్క కొత్త పథకం తేలేదన్నారు. కేటీఆర్‌పై అక్కసుతో జన్ బాగ్ ఫాం హౌస్, రాజ్ పాకాల, డ్రగ్స్ అంటూ అక్రమ కుట్రలకు పాల్పడుతూ, ఈవిషయమై సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. కేటీఆర్‌పై కక్ష్యా సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తుగ్లక్ పాలన తలపిస్తూ, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అస్తిత్వాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు. తెలంగాణ తల్లిని మింగేసిందని వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈరేస్‌లో ఎలాంటి అవినీతి, దుర్వినియోగం, కమీషన్లు అనేవి లేవని, రాష్ట్రంలో కాలుష్య రహిత సమాజంగా ఉంచాలనే సదుద్దేశ్యంతో మోటారు స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గతంలో లాభం చేకూరిందని చెప్పారు. ద్వంద వైఖరితో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, నాన్ బెయిలబుల్, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో స్థానిక ఎమ్మెల్యే కడియం చేసింది శూన్యమని చెప్పుకొచ్చారు. కేవలం అధికార దాహంతో పార్టీ మారాడని విమర్శించారు. కేటీఆర్‌ను అక్రమంగా కేసుల్లో ఇరికించి, జైలుకు పంపాలనే పలు కుట్రలకు పాల్పడుతూ, కక్ష్య తీర్చుకుంటున్నారన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మహిళల్ని అడ్డుపెట్టుకుని అబాసుపాలు అవడం తప్ప మరొకటి లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, కనకం గణేష్, గుర్రం శంకర్, చింత శ్రీనివాస్, మాతంగి దేవయ్య చిట్టిబాబు, ఏసుబాబు, ఆకారపు అశోక్, హీరా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు శ్రీహరిత ఆసుపత్రి సాహసం..

క్యాన్సర్ రోగులకు ఆపరేషన్
షుగర్‌తో బాధపడే గర్భిణీ మహిళలకు శస్త్ర చికిత్సలు
కుట్టు లేకుండా ఆపరేషన్లు
గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

నవతెలంగాణ-పాలకుర్తి



క్లిష్టమైన (క్రిటికల్ కేర్) పరిస్థితుల్లో ఉన్న రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించి రోగుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా శ్రీహరిత ఆసుపత్రి యాజమాన్యం సాహసోపేతంగా ఆపరేషన్లు నిర్వహిస్తుంది. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు మహిళలకు సంబంధించిన వ్యాధులను, అస్తమా, షుగర్, గుండె జబ్బు లాంటి వ్యాధులకు వైద్యం అందించడంలో శ్రీహరిత ఆసుపత్రి కేరాఫ్‌గా నిలిచింది. బుధవారం ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ హరిత, డాక్టర్ సంజయ్‌లు మాట్లాడుతూ ఆసుపత్రికి అతి క్లిష్టమైన రోగులు వస్తుంటారని తెలిపారు. వారికి మనోధైర్యాన్ని కల్పించి మెరుగైన శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని వివరించారు. మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గర్భాశయం ముఖద్వారంలో మాంసం పెరిగిందని గుర్తించామని తెలిపారు. ముక్కు పరీక్షతోపాటు సిటీ స్కాన్ నిర్వహించడంతో క్యాన్సర్ వ్యాధిగా నిర్ధారణ అయిందని తెలిపారు. ఐలమ్మ కుటుంబ సభ్యుల అనుమతితో శ్రీహరిత ఆసుపత్రిలోనే (సర్జికల్ హాంకాలజిస్ట్) క్యాన్సర్ డాక్టర్ వినోద్ కుమార్ దుస్సా సహకారంతో క్యాన్సర్ వ్యాధి నివారణ శస్త్ర చికిత్స నిర్వహించామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.నాలుగు నుండి ఐదు లక్షలు ఖర్చు అవుతుందని వివరించారు. అతి తక్కువ ఖర్చుతో శ్రీహరిత హాస్పిటల్‌లో శస్త్ర చికిత్సలు నిర్వహించి రోగులకు బాసటగా నిలుస్తున్నామని తెలిపారు. అతి క్లిష్టమైన పరిస్థితుల్లో నాలుగు గంటల పాటు ఆపరేషన్ నిర్వహించామన్నారు. పాలకుర్తి గ్రామానికి చెందిన ఎడవల్లి మౌనిక గర్భవతి కావడంతో షుగర్ వ్యాధితో బాధపడుతుందని తెలిపారు. గర్భవతులకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలను అందిస్తూ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ హరిత, పిల్లల వైద్య నిపుణులు పర్యవేక్షణలో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి నాలుగు కిలోల 2 గ్రాముల బాబును బయటకు తీసి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న మౌనిక మొదటి కాన్పు హైదరాబాద్‌లో గల ఓఆసుపత్రిలో ప్రసూతి సందర్భంగా పాప మరణించిందని తెలిపారు. మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన కొమురమ్మ గర్భాశయంలో గడ్డ ఏర్పడడంతో కడుపు నొప్పితో తీవ్రమైన బాధను అనుభవించేదని వివరించారు. అధునాతన వైద్యంతో కుట్టు లేకుండా లాప్రోస్కోప్ శస్త్ర చికిత్స నిర్వహించి అరకిలో గడ్డను గర్భాశయం నుండి బయటకు తీశామని తెలిపారు. ఎలాంటి క్రిటికల్ పరిస్థితుల్లో ఉన్నా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శ్రీహరిత ఆసుపత్రి వైద్యులు రోగులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

శ్రీ హరిత ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణురాలు హరిత



మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం. సంక్లిష్టమైన పరిస్థితుల్లో రోగులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్నారు. తీవ్రమైన క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో కృషి చేస్తున్నాం. మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వ్యాధులన్నింటికీ మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం.

క్లిష్టమైన రోగులను ఆదుకోవడమే లక్ష్యం

శ్రీహరిత ఆసుపత్రి జనరల్, క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ సంజయ్



అతి క్లిష్టమైన రోగులను ఆదుకోవడమే లక్ష్యంగా శ్రీహరిత ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నాం. జనరల్, క్రిటికల్ కేర్ తో పాటు అస్తమా, గుండె సంబంధించిన వ్యాధులు, షుగర్ లాంటి అత్యవసర వ్యాధులకు నివారణ చర్యలు చేపడుతున్నాం. అధునాతన వైద్యంతో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నాం. గుండె సంబంధించిన వ్యాధుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నాం.

నేరాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

సీఐ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

నేరాలను నివారించేందుకు ప్రజలందరూ భాగస్వాములై గ్రామాలతో పాటు వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం మండలంలోని పాలకుర్తి, గూడోళ్ల గూడెం గ్రామాలను సైకిల్‌పై సందర్శించి సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయని, ఆభరణాలను దొంగిలిస్తున్నారని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను నివారించవచ్చని వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటులో మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళవారం రాత్రి జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షణలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం.లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, ట్రైన్ ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారని సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. . నేరాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాల్లో, వీధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

క్రైస్తవుల భావప్రకటన స్వేచ్ఛను హరించొద్దు

అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఇల్లందుల సుదర్శన్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్


డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కల్పించిన క్రైస్తవుల భావ ప్రకటన స్వేచ్ఛను హరించొద్దని అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఇల్లందుల సుదర్శన్ అన్నారు. బుధవారం చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో సీయోను ప్రార్థనమందిరం ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శన్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి వ్యక్తిత్వం ముఖ్యమని భావించాలన్నారు. ప్రపంచదేశాల్లో ఆరాధించబడే దైవత్వం ఏసు ప్రభువని వివరించారు. కరుణ, దయ, జాలి సమాజ నిర్మాణానికి శాంతి, సమాధానం ఆభరణం వంటివన్నారు. ఇటీవల రఘునాథపల్లి మండల కేంద్రంలో క్రిస్మస్ సంబరాల నేపథ్యంలో కొందరు వ్యక్తులు అడ్డుకున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత దేశంలో సర్వమతాలు సమానమని, ఏవ్యక్తికైనా తనకు నచ్చిన మతం ఆచరించే విధానం ఉన్నదని మరువద్దన్నారు. క్రైస్తవులపై తరచూ దాడులు జరుగుతున్నాయని, పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా సోదరి, సోదరభావంతోఅందరం కలసిమెలసి ఉండాలని, ఏసుక్రీస్తు బోధన తెలుపుతున్నదని, సమస్త లోకానికి ఏసు మాదిరి జీవితమే ఆచరణాత్మకమైందని, శాంతి, సమాధానం మార్గమన్నారు. అనంతరం ప్రేమవిందు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పాస్టర్ సీమోను, పాస్టర్లు తిమోతి, నతానియేలు, చుక్క అంజి, గడ్డమీది రామస్వామి, తాళ్లపల్లి క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఆఫర్ 20 మందికి మాత్రమే..!

సైబర్ నేరగాళ్ల కొత్త పంథా..?

నవతెలంగాణ-బచ్చన్నపేట



రూ.2వేలు వేస్తే రూ.18 500 డైరెక్ట్ బ్యాంకు ఖాతాలోకి.. నేను పోలీసును నాకు డబ్బులు వచ్చాయి. వాట్సాప్ గ్రూపులో ఘరానా మోసం.. అమాయక ప్రజలే లక్ష్యంగా నేరగాళ్ల చెలరేగిపోతున్నారు.తాజాగా వాట్సాప్ గ్రూ పులను టార్గెట్ చేసు కొని మోసాలకు పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. బీసీ జర్నలిజం అనే వాట్సాప్ గ్రూప్‌లో మొదటగా చేరి ఆతర్వాత అడ్మిన్‌గా తీసుకొని అప్పటికే అందులో ఉన్న గ్రూప్ అడ్మిన్ అందరిని తొలగించి తమ యొక్క మాయమాటలతో ఈగ్రూపులో చేరిన సభ్యులందరికీ నమస్కారం చెబుతూ ఆపిమ్మట ఇందులో ఉన్న గ్రూపు నిరుపేద కుటుంబ సభ్యులకు మీరు 9030211090 గల నెంబర్‌కు రూ.2000 వేస్తే పలానా ట్రస్టు ద్వారా రూ.18,500 వస్తాయని నమ్మబలుకుతూ ఈఅవకాశం మొదటగా చేరిన 20 మందికి మాత్రమేనని అంటూ మోసపూరిత వాగ్దానాలు చేసి కొందరు నమ్మి వారికి డబ్బులు చెల్లించడంతో వెంటనే చెల్లించిన డబ్బు వ్యక్తిని గ్రూపులో నుండి రిమూవ్ చేస్తూ మోసాలకు పాల్పడ్డారు. అలాగే 8096849390 ద్వారా నేను సీఐని నాకు డబ్బులు వచ్చాయి అని తెలపడంతో అందులో ఉన్న చాలామంది సభ్యులు వారికి డబ్బులు పంపినట్లు తెలిసింది. వెంటనే ఆగ్రూపులో ఉన్న సుమారు 840 సభ్యులకుగాను 675కు పడిపోవడంతో అసలు విషయం బయటకు వచ్చింది. ఇప్పటికైనా ఇలాంటి మోసపూరిత వాగ్దానాలకు వాట్సాప్ గ్రూపులో ఉన్న సభ్యులు మోసపోవద్దని పోలీసులు తెలిపారు.

సైబర్‌క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



ఎస్సై ఎస్‌కే.హమీద్..

సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త గ్రూపులు చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సప్ గ్రూపులో చొరబడి అడ్మిన్‌గా ఉన్న వారిని తొలగించి అడ్మిన్‌గా ఉంటూ గ్రూప్ అందరికీ నమస్కారం. హర్ష సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆఫర్ ఇస్తున్నామని పూర్ ఫ్యామిలీకి చేస్తున్న ఆఫర్ ఇది. గ్రూపులో ఎంత మంది ఉన్నా అంత మందికి ఆఫర్ ఇస్తున్నామని, రూ.2 వేలు పే చేసిన వారికి రూ.18,500 వేస్తున్నామని మీరు వేసిన 5 నిమిషాల్లో అమౌంట్ వేస్తామని కావాలనే వారు మెసేజ్ చేయండని, డోంట్ మిస్ ఆఫర్ ఎవరు కూడా మిస్ అవకండి 20 మందికి మాత్రమే అని గ్రూపులో ఫేక్ పోస్టులు పెడుతూ కొత్త పద్ధతులలో నేరాలకు పాల్పడుతున్నారని ప్రజలు నమ్మ వద్దని తెలిపారు. ఇలాంటివారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.


రిపోర్టర్ బాలనర్సయ్య పుట్టినరోజు వేడుకలు..



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట జనంసాక్షి రిపోర్టర్ మల్యాల బాలనర్సయ్య(బాలు) పుట్టిన రోజును బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ పాల్గొని, జనంసాక్షి రిపోర్టర్ మల్యాల బాలనర్సయ్య శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బచ్చన్నపేట వివిధ పత్రికల రిపోర్టర్లు తెలుకంటి మురళీ, ముసిని వీరగౌడ్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి భిక్షపతి, సందెల బాలసిద్దులు, రెడ్డబోయిన హరికుమార్, తెలుకంటి శ్రీనివాస్, గర్నపల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హరీష్‌రెడ్డి



నవతెలంగాణ-ఎన్‌జీవోస్‌కాలనీ

హనుమకొండ సుబేదా రిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును బుధవారం కర్ర హరీష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసంద ర్భంగా హరీష్‌రెడ్డి, వారి కుటుం బసభ్యులు ఎమ్మెల్యే నాగరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సిద్ధలగుట్టలో పోటెత్తిన భక్తులు..

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్ధలగుట్టలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఈసందర్భంగా ఆలయ గర్భగుడిలో భక్తులు సిద్దేశ్వర స్వామిని ప్రత్యేకంగా పూజలు చేస్తూ అర్చనలు నిర్వహిస్తూ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈసందర్భంగా పలువురు పార్టీల నాయకులను ఆలయ ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ శాలువాలు కప్పి సత్కరించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రధాన పూజారి ప్రజలకు ఆశీర్వాదాలు అందించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, చేనేత రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుర్రపు బాలరాజు, వేముల మురళీ, గట్టు రామచంద్రం, చిమ్ముల విజయభాస్కర్, దిద్దిగా రమేష్, కోడూరి మహాత్మాచారి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

మహబూబాబాద్

గురువారం జనవరి 02, 2025 www.navatelangana.com



పజ్రలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని వేం నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం-2025 పురస్కరించుకుని ప్రభుత్వ సలహా దారుడు వేంనరేందర్‌రెడ్డిని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహబూ బాబాద్ నియోజకవర్గ, కేసముద్రం ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, అష్టఐశ్వర్యాలతో ఆయురా రోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ చందర్‌రెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

గోపా సేవలు మరింత విస్తృతం చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు గోపా ఆధ్వర్యంలో నిర్వహించే సేవలు మరింత విస్తృతపరచాలని, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్యలు అన్నారు. గోపా తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గోపా డివిజన్ అధ్యక్షులు, వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్‌గౌడ్, భాగ్యశ్రీ బోర్‌వెల్స్ ప్రొప్రేటర్ దేశగాని కుమార్‌గౌడ్‌ల ఆర్థిక సహకారంతో రూపొందించబడిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో వారు ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపా మండల అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్యగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి వారు మాట్లాడారు.. అణగారిన వెనుకబడిన ప్రజల ఐక్యతకు కృషి చేస్తూ వారిని సామాజికంగా అభివృద్ధి దిశలో పయనించే విధంగా ప్రయత్నం చేయాలని, ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి బాలగాని నర్సయ్య గౌడ్, గోపా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్రామ్ నర్సయ్య గౌడ్, కోశాధికారి పనస ప్రవీణ్ గౌడ్, గౌడ ప్రతినిధులు చీకటి అశోక్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, రావుల యాదగిరి గౌడ్, తండ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ కవిత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోతు కవిత పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, కేసముద్రం పట్టణ అధ్యక్షులు వీరునాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి , బీసీసెల్ మండల అధ్యక్షులు తారాసింగ్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు బుర్ర కుమారస్వామి, కొమ్ము రాహుల్, పందుల సంజీవ, బానోతు వెంకన్న, బిర్రు వెంకన్న, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్




నవతెలంగాణ-తొర్రూరు

భారత మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిల ఆదేశానుసారం మాజీ ప్రధాని మనోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సుంచు సంతోష్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి, దేశ ప్రగతికి బాటలు వేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, నాయకులు పెదగాని సోమయ్య, హనుమాండ్ల నరేందర్‌రెడ్డి, ధరావత్ సోమన్న, వీసంపల్లి బాలకృష్ణ, వెన్నెం సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, గూడెల్లి రామచంద్రయ్య, నడిగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 3న ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండల ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఎనిమిది, తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎవరైతే పాఠశాల స్థాయి నుండి మండల స్థాయికి ఎంపికైనారో, వారికి ఆంగ్ల ఒలింపియాడ్, ఎలక్యూషన్ పోటీ పరీక్షలను జనవరి 3న శుక్రవారం మండల స్థాయిలోజడ్పీహెచ్ఎస్ మరిపెడలో నిర్వహిస్తున్నామని కావున గవర్నమెంట్, ఎయిడెడ్, జిల్లా పరిషత్, మోడల్, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపల్స్, స్పెషల్ ఆఫీసర్స్, హెడ్ మాస్టర్స్ పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను మండల స్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు ఆంగ్ల ఉపాధ్యాయులకు సహకరించి ఆంగ్ల ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్, మరిపెడ మండల ఎల్టా కన్వీనర్ జి.మంగులు కోరారు.

హమాలీ కార్మికులకు పెంచిన ధరలను అమలు చేయాలి

నవతెలంగాణ-గార్ల:



సివిల్ సప్లైస్ జీసీసీ హమాలీ కార్మికుల ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన నూతన రేట్ల ఒప్పందాన్ని వెంటనే అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి వీరాస్వామి డిమాండ్ చేశారు. జీసీసీ హమాలీ వర్కర్స్ యూనియన్‌ల జేఏసీ పిలుపు మేరకు సివిల్ సప్లై హమాలీ శాఖ (సీఐటీయూ) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక సివిల్ సప్లై గోడౌన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరాలకు సంబంధిన నూతన రేట్లను పెంచాలని కోరుతూ హమాలీ కార్మిక సంఘాల అధ్వర్యంలో అనేక సార్లు విన్నవించినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని తెలిపారు. ఈనేపథ్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి పది నెలల తరువాత కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి ఎగుమతి-దిగుమతి ధరలను రూ.26 నుండి 29లకు పెంచేందుకు అంగీకారం తెలిపిందని చెప్పారు. జనవరి నుండే పెంచిన ధరలను పెంచాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇస్తారి, సర్వయ్య, ముత్తయ్య అంజీ, సునీల్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజేష్, ప్రశాంత్, శివ, వెంకన్న తదితరులు ఉన్నారు.

బెల్ట్ షాపులను రద్దు చేయాలి



- ఎక్సైజ్ ఆఫీసు ఎదుట ధర్నా, వినతిపత్రం అందజేత
- సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

మద్యం బెల్టు షాపులను రద్దు చేయాలని సీపీఐ(ఎం) వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు డిమాండ్ చేశారు బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి రావుల రాజు. సమ్మెట రాజమౌళిలు మాట్లాడారు. మహబూబాబాద్ పట్టణంలో మత్తు పదార్థాలు, మద్యాన్ని బెల్ట్ షాపుల ద్వారా అమ్మడం వలన ఎప్పుడు పడితే అప్పుడు దొరుకుతుంది కాబట్టి యువత రోజురోజుకు చెడిపోతున్న పరిస్థితి కనబడుతుందన్నారు.. దీనిని అరికట్టాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మత్తు పదార్థాల మీద బెల్టు షాపుల మీద ఉక్కు పాదం మోపుతామని చెప్పి సంవత్సరం అవుతున్నా గత ప్రభుత్వంలో రాత్రి 10 గంటల దాటా షాపులుంటే, ఈప్రభుత్వంలో 12 గంటల దాకా షాపులలో మందు అమ్ముతున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో చీపిరి యాకయ్య. దేవత్ హేమానాయక్, చాగంటి భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, ఇల్లుటూరి లాలయ్య, పులుగుజు వెంకన్న, పంజాల ఉపేంద్ర, తేలూరి వీరభద్రం, నూనె శ్రీనివాస్, రేఖ దేవేందర్, తోటయాకన్న, నలమాస వెంకన్న, ఓరుసు మల్లేష్, బానోతు బాబు, భద్రాషి లు పాల్గొన్నారు.

కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాలి..

- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



10 ఏళ్ళ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి అధికారంకు దూరమైన ప్రజలలో నమ్మకం ఉందని ఇలాంటి కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కోరారు. బుధవారం తన స్వగ్రహమైన ఉగ్గంపల్లిలో ఆయన నాయకులు కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం బీఆర్ఎస్ పోరాడుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. లగచర్ల ఘటన విషయంలో గిరిజనుల భూములను బలవంతంగా గుంజుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించగా గిరిజనుల అండగా నిలబడి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోరాటాలు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో శుభం కలగాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోతు సింధూర రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, బీఆర్ ఎస్ జిల్లా నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, మాజీ ఎంపీపీలు గుగులోతు అరుణ రాంబాబు, గూగులోతు వెంకన్న, మాజీ జడ్పీటీసీలు తేజావత్ శారదరవీందర్‌నాయక్, బాల్ని మాణిక్యం, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీను, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

డ్రైవర్లు ప్రజలను గమ్యస్థానానికి చేర్చాలి



- రోడ్డు భద్రత మాస ఉత్సవాల కార్యక్రమంలో డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-తొర్రూర్

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డ్రైవర్లు జాగ్రత్తగా బస్సులను నడుపుతూ ప్రజలను గమ్యస్థానానికి చేర్చాలని ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక డిపో గ్యారేజ్ ఆవరణంలో డిపో మేనేజర్ పద్మావతి అధ్యక్షతన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మహబూబాబాద్ ఎంవీఐ సాయిచరణ్, వెంకట్‌రెడ్డిలు పాల్గొని జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈజనవరి మాసంలో ఉదయం పొగ మంచు ఎక్కువగా కురుస్తున్నందున డ్రైవర్లు వాహనాలను ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తగా నడపాలన్నారు. ప్రతి ఒక్కరూ టూవీలర్ నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి రోడ్ సేఫ్టీ పాటిస్తూ ఓపికతో జాగ్రత్తగా తమ యొక్క విధులను నిర్వర్తించాలన్నారు. ఉద్యోగులు యోగా చేస్తూ తమ యొక్క ఆరోగ్యాలను కాపాడుకొని విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాద రహిత మండలంగా ఉంచాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎం.విజయ్ కుమార్, ఎస్‌టీఐ రజిత రెడ్డి, ఎల్‌హెచ్ గోపాల్‌రెడ్డి, ఎడీసీలు, సూపర్‌వైజర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర:

నూతన సంవత్సర వేడుకలు మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా యువత రోడ్ల మీదకు వచ్చి, మస్తుగా ఎంజాయ్ చేశారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ లు కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్‌కుమార్, దుంపల దామోదర్‌రెడ్డి, దుంపల సమ్మయ్య, కృష్ణమూర్తి, నిమ్మల విజయ శ్రీనివాస్, గంగాధర్, రఘు, అనపురం రవి, చిలుక భిక్షపతి, బాలు, హేమాని, వీరన్న, శ్రీను, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



సింగు సత్యమ్మకు నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు సింగు నరసయ్య సతీమణి, సీపీఐ పార్టీ ఆఫీస్ ఏరియా శాఖ కార్యదర్శి సింగూ శ్రీనివాస్, మున్సిపల్ ఉద్యోగి సింగు రమేష్‌ల తల్లి సీపీఐ తరపున జయ్యారం గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు సింగు సత్యమ్మ(95) అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి, నాయకులు గుగులోతు వెంకట్, మున్సిపల్ ఉద్యోగులు నాగేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస్, స్వాతంత్ర్య సమరయోధుడు నూకల లింగారెడ్డి, రవీందర్‌గుప్తా, నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న, మేక వీరన్న, ఎండీ. మహమూద్, మంద శంకర్, కూరాకుల పాల్, ఆలేటి మహేష్, నక్క నాగార్జున, చెక్కల సురేష్, సింగం విష్ణు, గుడిబోయిన మాధవ్, ధరావత్ అనిల్‌లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి

నవతెలంగాణ-గార్ల:



అయ్యప్ప మాలదారుల స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని అయ్యాప్ప పీఠాల వద్ద బుధవారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో, పినిరెడ్డిగూడెం గ్రామంలో అంజనేయస్వామి ఆలయంలో మాలధారణ స్వాములు యాభై మందికి పైగా స్వాముల ఇరుముడి కార్యక్రమం గురుస్వాముల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా బంధుమిత్రులతో అయ్యాప్ప భజనలతో కోలాహలంగా పండుగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించి శబరిమలై బయలు దేరారు. ఈకార్యక్రమంలో మాల ధారణ గురుస్వాములు టి.విజయరాముడు, టి.కొండల్‌రెడ్డి, వి.వెంకటేశ్వర్లు, వి.రాము, బి.రమేష్, టి.రవీందర్, నారాయణ స్వాములు గంగావత్ అరుణ్, ఎం.శ్రీనివాస్, ఉపేందర్, దశరథ్, నరసయ్య, మాజీ సర్పంచ్‌లు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, అజ్మీర బన్సీలాల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఇరుముడితో శబరిమలైకి.. అయ్యప్ప స్వాములు..

గాయత్రి జ్యువెలరీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని సాయిదుర్గ కుటీరం స్వాములు గురు స్వామి కొత్తపల్లి శేఖర్ బుధవారం శ్రీధర్మశాస్త్ర దేవాలయంలో దేవాలయ ప్రధాన తాంత్రిక వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి శబరి యాత్రకు బయలుదేరారు. దేవాలయంలో ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా గాయత్రి జ్యూవెలర్స్అధినేత బోగోజు వేణుగోపాలచారి జువెలరీ షాపు క్యాలెండర్‌ను దేవాలయ ప్రధాన తాంత్రివర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములచే ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో దేవాలయ బాధ్యులు ఓలం చంద్రశేఖర్, పోలేపల్లి యాకుబ్‌రెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, గురుస్వామి కొత్తపల్లిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ పట్టణ కేంద్రంలోని షారోన్ ఏజీ చర్చి ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ గుమ్మడి ప్రభాకర్ పేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం హౌసింగ్ బోర్డ్ లో ఉన్న చర్చిలో పేదలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలతో పాటు ఒక జత బట్టలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమ శాంతి కలిగి ఉండాలన్నారు. సమాధానం, తగ్గింపు, ఓపిక, కలిగి ఉండాలని ఏసుప్రభు వాక్యంలో పొందుపరిచారని ఆయన సూచించారు. పరులకు సహాయపడాలని కోపం, ద్వేషం ఉండకుండా సహాయం చేస్తూ ప్రజల ఆశీర్వాదాలతో దేవుని మహిమలతో కలిగి ఉండాలని పాస్టర్ ప్రభాకర్ వారిని కోరారు. ఈకార్యక్రమంలో పాస్టరమ్మ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో మృతి చెందిన పిట్టల పార్వతమ్మ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించినట్లు మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ తెలిపాడు. బుధవారం ఆమె పార్థవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆమె గ్రామంలో అందరితో మంచిగా కలియతిరిగి గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేసే వ్యక్తి అని అన్నాడు. ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. వీరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పెరుమాండ్ల శంకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్, పిట్టల. ఉప్పన్న, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పిడుగు రాము, పెరుమాండ్ల కిరణ్, ప్రదీప్, పిట్టల యోగి ,సింగారపు. సుధాకర్, రాజు, వెంటసోములు, యాకన్న, శ్రీకాంత్, సాగర్, పిడుగు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి



నవతెలంగాణ-తొర్రూరు

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలి యూనియన్ తొర్రూరు కార్మికులు బుధవారం తొర్రూరు పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద నిరవధిక సమ్మెకు దిగారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ భిక్షపతి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పి.కిరణ్ కుమార్, పల్లె సైదులు, వెంకట మల్లు, బొట్ల శ్రీను, జమ్ముల వెంకటమల్లు, రమేష్, కత్తుల కుమార్, కె.భిక్షం, ఉప్పుల చంద్రు, జి.రాజు, కృష్ణమూర్తి, రామ్మూర్తి, కె.రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో ఆధార్ సేవలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సుచేంధర్ తెలిపారు. కేసముద్రం మండల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఆధార కేంద్రంలో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తపాల శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలందిస్తుందన్నారు. కేసముద్రం సబ్ పోస్ట్ ఆఫీస్ పని వేళల్లో ఆధార్ నమోదు కేంద్రం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్, సాలయ్య ఆధార్ నమోదు కేంద్ర ఆపరేటర్ భూక్య సుధాకర్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం జనవరి 02, 2025

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఎవరికి డబ్బులు ఇవ్వొద్దు

కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారులు ఎవ్వరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,అర్హులైన ప్రతి లబ్దిదారులకు ప్రజా ప్రభుత్వం ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపే దలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరులో ప్రజాపాలన గ్రామసభలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఒక క్రమ పద్ధతిలో కంప్యూ టరీకరణ చేసి,ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల ప్రకారం అధికా రులు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు ఈ నేపథ్యంలో అధికారులు కానీ, ఇతర దళారులు కానీ ఇందిరమ్మ ఇళ్ల ఇప్పిస్తామని డబ్బులు అడిగితే ఎవరికి కూడా డబ్బులు ఇవ్వొద్దన్నారు. ముఖ్యంగా మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేయాలని పట్టు దలతో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎలాంటి అక్రమా లు జరగకుండా ఉండాలని సంభదిత అధికారులకు ఇప్పటికే ఆదే శాలు జారీ చేసినట్లు తెలిపారు. సర్వేలో భాగంగా ఎవరైనా అధికా రులు లబ్దిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తే ఉన్నతాధికారులు వెంటనే వారిపై చర్యలు తీసుకుని, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విజయవంతం చేయాలి

ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డా ఎక్స రోడ్ వద్ద ఉన్న పీఎస్ఆర్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఉంటుందని, ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క వస్తున్నా రని విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్య క్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలో కోరారు. ములుగు జిల్లాలోని రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల,గ్రామ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్టీసి నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సంస్కృతి విభాగం మండల కన్వీనర్‌గా నరసింహాచారి

నవతెలంగాణ -తాడ్వాయి



మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పబ్బోజు నరసింహాచారి(సూరి)ని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్కృతిక విభాగం మండల కన్వీనర్‌గా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ బుధవారం తెలిపారు. నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కష్టపడ్డాడని అన్నారు. ఆయన కష్టాన్ని గుర్తించి సంస్కృతి కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు అనంతరం తన ఎన్నికకు సహకరించిన మంత్రి సీతక్క, బొల్లు దేవేందర్ ముదిరాజ్ కు నరసింహ చారి ధన్యవాదాలు తెలిపారు. మేడారం ట్రస్ట్ బోర్డుచైర్మన్ అరెం లచ్చు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజాఫర్ ఖాన్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్లు, యానాల సిద్ది రెడ్డి, జగన్, రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని హక్కులు రాజ్యాంగం కల్పించింది

ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రజాస్వామ్యంలో జీవించే హక్కు మాట్లాడే హక్కు స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించుకునే హక్కులు భారత రాజ్యాంగం కల్పించిందని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. కాటారంలో మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది ఉన్మాదులు భావాలను ఆలోచనలను ప్రకటించే స్వేచ్ఛ లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. బావ ప్రకటన స్వేచ్ఛను హరించే శక్తులను సంఘటితంగా ఎదుర్కొందాం అన్నారు. మేధావులకు అండగా నిలుద్దాం అన్నారు. ప్రజలు ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ పై దాడిని ఖండించాలని పీక కిరణ్ అన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండల కేంద్రానికి చెందిన బొడ్డు లక్ష్మి నారాయణ, డొంగిరి బుచ్చయ్య, బొమ్మన మొండక్క ఇటీవల పలు కారణాలతో మరణించారు. బుధవారం బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందన్నారు. నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాముత్తారం మండలం పోలారం గ్రామంలో తాళ్లపెల్లి సారయ్య మహాముత్తారం గ్రామంలో బౌతు సడవలి తల్లి పోసమ్మ, నర్సింగా పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నానమ్మ మధునమ్మ ఇటీవల మరణించింది. బుధ వారం బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం



కుటుంబంలో జరిగిన చిన్న గొడవ కారణంగా మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘట న బుధవారం మండల కేంద్రంలో లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గణపురం గ్రామానికి చెందిన చిలుమోజు కృష్ణ(25) కుటుంబ సభ్యులతో గొడవ జరగ డంతో మనస్థాపన చెంది ఇంట్లో ఉరేసుకున్నాడు. గమ నించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడని తెలిపారు. మృతుడికి భార్య దీపిక, కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గణేష్ చౌక్ లో చోటుచేసుకుందిభూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్ తెలిపిన విరాల ప్రకారం.. మంగళవారం రాత్రి గాజుల వెంకటయ్య(52) అనే వ్యక్తి గణేష్ చౌక్ నుండి శాంతినగర్ కు కిరాణం షాప్‌కి వెళ్లాడు. తన ఇంటికి వెళ్తుండగా బాంబుల గడ్డకు చెందిన చంటి శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతినగర్ దగ్గర అతివేగంగా , అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా బండి నడిపి వెనుక నుండి గాజుల వెంకటయ్యను ఢీకొట్టడంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎంజీఎం వరంగల్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం చనిపోయాడు. మృతుని భార్య గాజుల ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరేష్ తెలిపారు.

అక్రమ ఇసుక తరలింపుపై విచారణ కొనసాగుతుంది

తహసీల్దార్ గిరిబాబు

నవతెలంగాణ -తాడ్వాయి



అక్రమ ఇసుక తరలింపుపై విచారణ కొనసాగుతుంద ని తహసీల్దార్ గిరిబాబు ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గిరిబాబు మాట్లాడుతూ ఇసుక తరలింపు విచారణ ఉత్తదే అని సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం సరైనది కాదన్నారు. ఈ విషయంలో సీసీ కెమెరా ఫుటేజ్ వీడియోలు సేకరణ జరుగుతుందన్నారు అక్రమ ఇసుక తరలించే వాహనాలను సీజ్ చేయవల సిందిగా పోలీస్ వారిని కోరినట్లు తెలిపారు. వారు ఇంకా ఆ ఫుటేజ్ వీడియోలు ఇవ్వడానికి కొంత సమయం పడుతుందని సమాచారం మేరకు వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ వారిని సమాచారం అడిగిన ఓసి ఆఫీస్ కాపీ ల సమయం పడుతుందన్నారు. అక్రమ ఇసుక పైన అక్రమంగా తవ్విన జెసిబికి జరిమానా విధిం చామన్నారు. అక్రమంగా ఇసుక తరలించిన వాహనాలను సీసీ కెమెరాలు ద్వారా గుర్తించి వారి మీద తగు చర్యలు తీసుకుంటమని తహసీల్దార్ గిరిబాబు అన్నారు.

రాపెల్లికోట, బెగ్లూర్‌లో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం, రాపెల్లికోట, బెగ్లూర్ గ్రామాలలో యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాలలో పాస్టర్స్ జోసెఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వ హించారు. పాస్టర్లు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు నూతనమైన ప్రణాళికల చేత నూతనమైన విధానంలో ముందుకు సాగాలని అన్నారు. తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తర్వాత జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాస్టర్ జోసెఫ్ - మరియా ఆవిష్కరణ చేశారు. రెండు గ్రామాల సంఘ పెద్దలు, స్థానిక విశ్వాసులు గ్రామస్తులు ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మానికి సహకరించిన మాజీ సర్పంచ్‌లు,వార్డు సభ్యులు, ప్రజలు, మండల అధికారులు, జిల్లా అధికారులు, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు సూరారం అంబటిపల్లి, రాపల్లి కోట, ఎనకపల్లి, పెద్దంపేట కృష్ణ రావుపేట, బెగులూరు, ఎల్కేశ్వరం బొమ్మపూర్ బ్రాహ్మణ పల్లి, కుదురుపల్లి, ఎడపల్లి, మెట్పల్లి కాళేశ్వరం పూసుకుపల్లి, పలుగుల ముద్దులపల్లి, నాగేపల్లి చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో యువత నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.



చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట అంబటి పల్లి, ఎన్నవల్లి, రాపల్లి కోట, సూరారం, బెగులూరు బ్రా హ్మణపల్లి, ఎస్సీ కాలనీ, తదితర గ్రామాల్లోని చర్చిల్లో బుధవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. పాస్టర్లు ఆదాం, ప్రకాష్, లూకా దయాకర్ రాజయ్య, శాంతకుమార్, సురేష్, ప్రకాష్, జోసెఫ్ దయా కర్, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందనలు

జిల్లా క్రీడల అధికారి తులా రవి

నవతెలంగాణ - ములుగు

సీఎం కప్ 2024 హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ములుగు జిల్లా క్రీడాకారులు రెండు బ్రాంచ్ మెడల్స్ గెలుపొందారు. అండర్ 20 విభాగంలో జావెలిన్ త్రోలో పి నిహారిక,షాట్ పుట్ జి వరుణ్ బ్రాంచ్ మేడం గెలుపొందారు. ఈ క్రీడాకారులను ములుగు జిల్లా క్రీడల అధికారి తుల రవి సార్, జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కోచ్‌లు,మేనేజర్స్ ఆదినారాయణ, రాజు, కుమారస్వామి, దేవేందర , లావణ్య కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, అధికారులు తదితరులు అభినందించారు.



బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో మంగళవారం ముందస్తుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల ముగ్గులు వేసి అలరించారు.అనంతరం కేక్ కట్ చేసి,స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యూర్ పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కొత్త సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో మంగళ వారం రాత్రి పోలీసులు జాగ్రత్త పడ్డారు. సాయంత్రం నాలుగు గంటల నుంచే కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశారు. మండలంలో అల్లరు, గొడవలు తలెత్తకుండా ఉండే దుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. రాత్రి వేళ వాహనాల స్పీడ్ను నియంత్రించేందుకు కొయ్యూర్, తాడిచెర్ల సెంటర్ ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు తనిఖీలు చేశారు. అడుగడుగునా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేశారు.

యాదవసంఘం ఆధ్వర్యంలో వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి కుదురుపల్లిలో కుదురుపల్లి యాదవ సంఘం ప్రెసిడెంట్ మారబోయిన రాజు ఆధ్వర్యంలో 2025 న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

